విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    శనివారం 19 అక్టోబర్ 2024    పేజీలు : 4 వెల : 2.00

## న్యాయదేవత కళ్లకు తొలగిన గంతలు

# సుప్రీం కోర్టులో కొత్త విగ్రహం




**మన వార్త** న్యాయదేవత కళ్లకు గంతలు తొలగాయ్. అవును మీరు చదువుతుంది నిజమే. ఇన్నాళ్లూ భారతదేశంలో న్యాయ దేవత విగ్రహం కళ్లకు గంతలు ఉండేవి. ఇకపై న్యాయదేవత కళ్లకు గంతలు ఉండకూడదని దేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టు నిర్ణయించింది.ఆ నిర్ణయానికి అనుగుణంగా.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆదేశాలతో సుప్రీం కోర్టులో కొత్తగా న్యాయదేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అత్యున్నత ధర్మాసనంలో ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు లేకపోవడంతో ఈ అంశం వార్తల్లో నిలిచింది. అంతేకాదు.. ఇన్నాళ్లూ న్యాయ దేవత రెండు చేతుల్లో.. కుడి చేతిలో న్యాయానికి ప్రతిబింబంగా నిలిచే త్రాసు, ఎడమ చేతిలో ఖడ్గం ఉండేవి. సుప్రీం కోర్టులో కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయ దేవత విగ్రహం ఎడమ చేతిలో ఖడ్గానికి బదులుగా రాజ్యాంగం ఉండటం గమనార్హం. సుప్రీం కోర్టులోని జడ్జీల లైబ్రరీలో ఈ విగ్రహాన్ని ఉంచారు. న్యాయం గుడ్డిది కాదని, చట్టానికి కళ్లున్నాయని బలమైన సంకేతమిచ్చే ఉద్దేశంతోనే న్యాయదేవత విగ్రహంలో సుప్రీం కోర్టు ఈ మార్పులుచేర్పులు చేసింది. అయితే ఇన్నాళ్లూ న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కట్టడం, చేతిలో ఖడ్గం ఉంచడం వెనక కారణం లేకపోలేదు.”చట్టం ముందు అందరూ సమానమే.. న్యాయస్థానం డబ్బు, అధికారం.. ఇతర హోదాను చూడదు” అనే సందేశమిచ్చేందుకే న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కడతారు. ఇక.. చేతిలో ఉంచే ఖడ్గం విషయానికొస్తే.. అన్యాయాన్ని న్యాయదేవత చీల్చిచెండాడుతుందని సంకేతం ఇచ్చేందుకు ఇలా న్యాయదేవత విగ్రహం చేతిలో ఖడ్గాన్ని ఉంచారు.ఇంత గొప్ప అర్థం ఉన్నప్పుడు మరి న్యాయదేవత విగ్రహంలో మార్పులు ఎందుకు చేశారనే సందేహం కలగడం సహజం. బ్రిటీష్ ఛాయల నుంచి భారతదేశ న్యాయ వ్యవస్థ బయటపడాలనే ఉద్దేశంతో పాటు.. చట్టం గుడ్డిది కాదని, రెండు కళ్లు తెరిచి అందరినీ సమానంగానే చూస్తుందని చాటి చెప్పే ఉద్దేశంతో జస్టిస్ చంద్రచూడ్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించినట్టు సమాచారం.

## మంత్రి అయిన రోజు నువ్వు నా కారు ముందు డ్యాన్స్ చేసినోడివి..

# రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు




**మన వార్త** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చుక్కలు చూపించారు. నిన్న సచివాలయంలో మీడియాతో రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతి మాటకు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలు.. ఆలోచన లేని మాటలు అని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్‌రావు ఫైర్ అయ్యారు.‘నాకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటుండు. ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్. బీఆర్ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్. నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు. నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్ పార్కు వద్ద నా వెనుక నిలబడి.. నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడివి నువ్వు.. మా బీఆర్ఎస్ పొత్తుతోనే నువ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్.. నీకు కృతజ్ఞత ఉన్నదా.. బీఆర్ఎస్ పార్టీ మీద..? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది..? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి’ అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్స్?కు లైన్ క్లియర్..

# అప్పీల్ పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు




**మన వార్త** గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్ల?ను హైకోర్టు కొట్టేసింది.దీంతో.. గ్రూప్-1 ఎగ్జామ్స్??కు లైన్ క్లియర్ అయింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. 8 మంది పిటిషనర్ల కోసం లక్షల మంది ఎందుకు ఇబ్బంది పడాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే పరీక్ష రెండుసార్లు రద్దయిందని గుర్తుచేసింది. పరీక్షల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.ఈ నెల (అక్టోబర్, 2024) 21 నుంచి గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 27 వరకూ పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. వీరి కోసం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్?లో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య క్లియర్ చేయడానికి..




**మన వార్త** హైదరాబాద్?లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ట్రాఫిక్ విభాగంతో కలిసి హైడ్రా పని చేయాలని నిర్ణయించుకుంది. ఈమేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాంపల్లిలోని ట్రాఫిక్ అదనపు కమిషనర్ ఆఫీస్ లో ట్రాఫిక్ కమిషనర్ విశ్వవరప్రసాద్, ఇతర ట్రాఫిక్ పోలీసులతో కలిసి సమీక్ష నిర్వహించారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి రివ్యూ మీటింగ్ లో చర్చించారు. డీఆర్ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ ఇప్పించాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది. వర్షం పడ్డప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రధాన రహదారులతో పాటు.. కాలనీల్లో ఫుట్‌పాత్?లను ఆక్రమించి ఉన్న దుకాణాలను తొలగించనున్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్లను, రహదారులను ఆక్రమించి షెడ్లు ఏర్పాటు చేసిన వ్యాపారులకు సమాచారం ఇచ్చి వాటిని తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు..

## సికింద్రాబాద్ లో ఫుట్‌పాత్ ?

# ఆక్రమణల తొలగింపు




**మన వార్త** సికింద్రాబాద్?లోని ఫుట్?పాత్ ఆక్రమణలను గురువారం పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్? డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పాదచారులకు దారి లేకుండా ఏర్పాటు చేసిన షెడ్లు, బండ్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. మోండా మార్కెట్ నుంచి ఆల్ఫా హోటల్ వరకు ఫుట్?పాత్?లు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని తొలగిస్తున్నామని చెప్పారు. డ్రైవ్ లో నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐలు, ఎస్సైలు, బల్దియా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారిని కలిసిన పియు బోధనేతర ఉద్యోగుల సంఘం సభ్యులు



**మహబూబ్ నగర్. అక్టోబర్ 18. (మన వార్త ప్రతినిధి ) :**
పాలమూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగులు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం పలు సమస్యలపైన ఎమ్మెల్యే కి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంమోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, పియు బోధనేతర సిబ్బంది సూర్య ,రామకృష్ణ ,నరేష్ , భరత్ ,రఘు, నరేందర్, రాము, నర్సింహులు గౌడ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**గంభీరావుపేట అక్టోబర్ 18 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్నారు..

## సెంట్ మేరీస్ పాఠశాల గుర్తింపు రద్దు చెయ్యాలి...




**–యజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్...**
**మేడ్చల్ జిల్లా మన వార్త ప్రతినిధి అంతోని :** మేడ్చల్ మండల్ పూడూరు గ్రామంలో ఉన్న సెంట్ మేరీస్ పాఠశాల హెూంవర్క్ పూర్తి చేయలేదని,ఫీజులు కట్టలేదని విద్యార్థులను చొక్కాలు విప్పించి మోకాళ్లపై కూర్చోబెట్టిన సెంట్ మేరీస్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి యజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్.ఫీజులు కట్టకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులతో యజమాన్యం చర్చించాలి కానీ విద్యార్థులపై వాళ్ల దౌర్జన్యం ప్రయోగించొద్దని సెంట్ మెరిస్ యజమాన్యానికి హెచ్చరించారు. విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థులను యజమాన్యం ఎలాంటి హాని కలిగించకుండా చదువు నేర్పించాలి కానీ వాళ్ళ ఇష్టారాజ్యంగా విద్యార్థులను చొక్కాలు విపించి మోకాల పైన కూర్చోపెట్టి విద్యార్థుల పట్ల పైసాచికత్వం పొందాలని అన్నారు. సెంట్ మేరీస్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలని విద్యాధికారులకు కోరారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని విద్యార్థుల ఆత్మగౌర దెబ్బ తీసే విధంగా వివరిస్తున్న పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. డిఐఈఓ, మండల విద్యాధికారులు ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యజమానులతో కుమ్మకవుతున్నారు కాబట్టే విద్యార్థుల పట్ల ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై సరిగా స్పందించట్లేదని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు ఫీజుల పేరుట విద్యార్థులను వేధిస్తున్నాయని , ఫీజు కట్టకపోతే మోకాళ్ళ పైన కూర్చోబెట్టి, పాఠశాల బయట ఎండలో నిలబెట్టి విద్యార్థులను హింసిస్తున్న ఎల్లో పాఠశాలలో మన జిల్లాలో ఉన్న చర్యలు మాత్రం అధికారులు తీసుకోవట్లేదు... విద్యార్థుల ఫీజు కట్టకపోతే వందలాది మంది విద్యార్థుల దగ్గర విద్యార్థుల తల్లిదండ్రుల పరువులు తీసే విధంగా విద్యాసంస్థల యజమాన్యం మాట్లాడడం సిగ్గుచేటట్టు. సెంట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న దానిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాన్ని రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు మనీష్, రాహుల్,దినేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులు కావాలి



**జమ్మికుంట, అక్టోబర్ 18( మన వార్త ప్రతినిధి):**
మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులు కావాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్నా కోటి అన్నారు.జమ్మికుంట పట్టణంలో నెలకొల్పిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి, డిఎం శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్నా కోటి,మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి డీ, వైస్ చైర్మన్ మాట్లాడుతూ కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు.ఇందులో భాగంగా జమ్మికుంట లో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు స్వతహాగా ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళా సంఘాల ద్వారాకానీ, బ్యాంకుల ద్వారా కానీ,శ్రీనిధి ద్వారా కానీ వారు ఎంచుకున్న యూనిట్ల కు లోను ఇప్పించి వారి ఎదుగుదలకు తోడ్పడడం జరుగుతుందని తెలిపారు.ఎంచుకున్న యూనిట్ల తో ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి కల్పించాలని కోరారు. కాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, ఇండివిడ్యుఆల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగలని వారు అన్నారు. అనంతరం ఇండివిడ్యుఅల్ యూనిట్లు 51, గ్రూప్ యూనిట్లు 9 లో పిడి స్వరూప రాణి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిని రమ, వీరన్న, దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు విజయ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయ సిబ్బంది



**వేములవాడ, అక్టోబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ఎన్గల్ గ్రామంలో కూలి పని చేసుకుంటూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వాసం ప్రసాద్ కుటుంబానికి స్థానిక ప్రాథమిక పాఠశాల,ఎన్గల్ ఉపాధ్యాయ సిబ్బంది 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ప్రసాద్ కి ఇద్దరు ఆడపిల్లలు,ఒక అమ్మాయి ప్రాథమిక పాఠశాలలో తమ విద్యార్థి అని తెలుసుకుని, వారు చాలా పేదరికంలో ఉన్నారని , అంత్యక్రియలకు కనీసం డబ్బులు లేకపోవడంతో, ఉపాధ్యాయులు వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు గుర్రం,కృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు,భూక్య.అమృతలాల్,వంగతిరుపతి,గుండి.శ్రీలత,మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుసుంబ.జనార్ధన్ పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఉమ్మడి పంచాయితీని కార్పొరేషన్ చేసే ప్రతిపాదనని ఉపసంహరించుకోవాలి




**–సిపిఎం మండ ల కార్యదర్శి వీర్ల రమేష్ డిమాండ్...**
**భద్రాద్రి కొత్తగూడెం17( జిల్లా మన వార్త ప్రతినిధి )**
సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం చప్పిడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన చింతలపూడి సత్యం భవన్లో జరిగింది ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వీళ్ళ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ చేయాలని ప్రతిపాదన చేసిందని ఈ యొక్క ప్రతిపాదన సరైంది కాదని సుజాతనగర్ మండలం సుజాతనగర్ పంచాయతీ ఇప్పటికి గ్రామీణ ప్రాంతంగానే ఉందని అత్యధికంగా వ్యవసాయ కూలీలు పని చేస్తే గాని పూట పుటగడవని పరిస్థితి ఉన్నదని పూర్తి గ్రామీణ ప్రాంతమైన సుజాతనగర్ను ఇప్పుడున్న పరిస్థితుల్లో కార్పొరేషన్ మార్చే పద్ధతి సరైనది కాదని కార్పొరేషన్ చేయటం వలన ప్రజలపై భారాలు పెరిగి పన్నులు కట్టలేని పరిస్థితి ఉంటదని వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చినటువంటి గ్రామీణ ఉపాధి హామీ పని ఈ కార్పొరేషన్ కాలనీ పరిధిలో ఉండదని ఈ సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీలో సుమారు 2000 మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని ఆ యొక్క వ్యవసాయ కార్మికులకు పని లేకుకార్యక్రమంలో కావున ప్రభుత్వం సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ కార్పొరేషన్ చేసే ప్రతిపాదన ఉపవాసం ఉంచుకోవాలని ఉపసంహరించుకోకపోతే సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ ప్రజలను ప్రజా సంఘాలను మేధావులను కలుపుకొని పోరాటానికి సిద్ధమవుతామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాట్రాల తిరుపతిరావు నల్లగొపు పుల్లయ్య ఉడుగుల శ్రీకాంత్ బాలు వెంకటేశ్వర్లు చల్లా ఏడు కొండలు కొమరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న దళారులు

**కమలాపూర్ అక్టోబర్ 18(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
కమలాపూర్ మండల పరిధిలోని వంగపెల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు గుండ్ర రాజకుమార్ తండ్రి కుమారస్వామి అంబాల గ్రామము, సానబోయిన అశోక్ తండ్రి మల్లయ్య పంగిడిపల్లి గ్రామం అను ఇద్దరూ ఒక ట్రాలీ ఆటో 363846 లో వంగపల్లి కి వచ్చి పత్తి కొంటామని చెప్పి పత్తిని కాంటా వేసే క్రమంలో వేయింగ్ మిషన్ తో తూకం వేయగా పత్తి వేయిట్ తక్కువగా వస్తుందనే అనుమానంతో వేరే కంటా మిషన్ తో కంటా వేయగా తుకంలో వ్యత్యాసం కనబడింది. పత్తి బరువు చాలా తక్కువ వస్తుందని వేయింగ్ మిషన్ ను లో తుకంలో మర్పు చేసే సెన్సార్ పరికరాన్ని అమర్చి తూకంలో వ్యత్యాసం వచ్చే విధంగా సెన్సార్ సిస్టం ని అమర్చారు. అనుమానంతో పరీక్షించి చూడగా ఆ వేయి%శీ%గ్ మిషన్ కు సెన్సార్ రిమోట్ సహాయంతో మరొక వ్యక్తి దానిని కనబడకుండా జేబులో రిమోట్ పెట్టుకుని నొక్కిన ప్రతిసారి 10 కిలోల తక్కువ బరువు ఉన్నట్లు చూపిస్తుందని కొలిపాక కుమారస్వామి వంగపల్లి వాస్తవ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు ఈ రకంగా బెజ్జంకి రాములు అను రైతు వద్ద కూడా కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వేయింగ్ మిషన్ ను పోలీసులు తనిఖీ చేయగా సెన్సార్ రిమోట్ నొక్కిన ప్రతిసారి ఉన్న దానికంటే పది కిలోలు తక్కువ చూపిస్తున్నది అని దర్యాప్తులో నిర్ధారించారు ఈ ఫిర్యాదు పై ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసి ఆటో ట్రాలీ ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించారు ఈ విషయం పై కొలతలు తూనికలు శాఖ అధికారి అయిన ఇన్స్పెక్టర్ స్రవంతి గారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి వేయింగ్ మిషన్ తనిఖీ నిర్వహించి వేయింగ్ మిషన్ ను సీజ్ చేయడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు ఈ సందర్బంగా సీఐ మాట్లడుతూ వ్యవసాయ మార్కెట్లో మాత్రమే వ్యవసాయ సరుకులను తరలించి లబ్ధిపొందాలని దలారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

## డివిజన్ బొల్లారం లో బిజెపి సభ్యత్వ డ్రైవ్ నిర్వహించిన మీడియా కన్వీనర్ పద్మిని



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ బొల్లారంలోని రిలయన్స్ స్మార్ట్ ఎదురుగా బిజెపి సభ్యత్వం డ్రైవ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని మరియు ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొయ్యి సుజాత నిర్వహించారు. తెలంగాణలోనే అగ్రగామి సభ్యత్వం మార్చాలని లక్ష్యంతో రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు డి వెంకటేష్.పి.మల్లికార్జున్ యాదవ్.సునీల్ యాదవ్. అజిత్. ప్రదీప్. పాల్గొన్నారు.

## డా"సర్ సయ్యద్ హమ్మద్ ఖాన్ 208వ జయంతిని ఘనంగా నిర్వహించారు..




**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 18 మన వార్త ప్రతినిధి అంతోని** : ఎస్సి.ఎష్టి .బిసి. ముస్లిం. ప్రంట్.ఆధ్వర్యంలో డా"సర్ సయ్యద్ హమ్మద్ ఖాన్ 208వ జయంతిని సూర్యలోక్ కాప్లెక్స్ అబిడ్స్ హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.జయంతిని ఉద్దేశించి ప్రో"నారాగోని వెంకటయ్య మాట్లాడుతూ. డా" సర్ సయ్యద్ హమ్మద్ ఖాన్ 17-10-18 17 న ఢిల్లీలో జన్మించాడు.ఇతని తండ్రి మీర్ ముత్తకి తల్లి అజీజున్నిస్సా ఇతని వంశస్తు లు మొఘల్ సామ్రాజ్యం లో ఉన్నత ఉద్యోగులుగా ఉండేవారు ఇతని 21 సం"లకే తండ్రి మరణించారు.ఆ పిదప తల్లి పెంపకంలో పెరిగాడు.ఇతని తల్లి క్రమశిక్షణ దార్మిక విశ్వాసాలు కల్గిన స్త్రీ ఇతని విద్యాభ్యాసం ఇంటి వద్ద మతశిక్షణలో గడిచింది దివ్యాఖురాన్ అరబ్బీ పార్షియాన్ గణితం వైద్యం అభ్యశించారు. చిన్నతనం నుండి సాంస్కృతిక కవి తాచర్చలల్లో పాల్గొనేవారు 1938 లో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపనీలో క్లార్క్ గా చేరి తన ప్రతిభతో సబ్ జడ్జిగా నియమించబడ్డారు.ఇతను భారతీయ విద్యావేత్త రాజకీయ నాయకుడు ఇస్లా మియా సామాజిక సంస్కర్త .నవీన బావాలు గలవాడు ముస్లిం సామాజంలో విద్యావ్యాప్తి కొరకు అహర్నిశలు కఠోరం గా కృషిచేసిన ఘనుడు.మహాత్మా జ్యోతి బాపూలే.సావిత్రి బాయి పూలే కంటే ముందే పేద ముస్లింల కోసం పాఠ శాలలు కాలేజీలు అలీగర్ లో ముస్లిం యూనివార్సిటీ ఏర్పాటు చేసారు.150 సం"ల క్రితమే ఇంగ్లీష్ బోధన జరుపాల ని మహమ్మదన్ అంగ్లో ఒరియాంటల్ కాలేజిని 1875లో స్థాపించాడు.1888 లో "సర్" అనే బిరుదును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సనాహుల్లా ఖాన్,కన్వీన ర్.సి.యల్.యాదగిరి. ప్రో"అన్వార్ ఖాన్.ప్రో"వెంకట దాస్. కే.డి.రమేష్.అబ్దుల్ క్వాద్రి.ఖాజామోహినూద్దీన్.తన్వీర్.మహేశ్వర్ రావు.జి.శంకర్.

## మల్లారెడ్డిపేటలో ఐకెపి సెంటర్ ప్రారంభం



**గంభీరావుపేట ,అక్టోబర్ 18 మన వార్త ప్రతినిధి**
మల్లారెడ్డిపేటలో మరియు లింగాపూర్ లో ఈరోజు వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి మండల అధ్యక్షులు యండి హమీద్ చేతుల మీద ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది, ఇ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలను సమకూర్చడం జరిగింది, రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా వారన్నారు, గత ప్రభుత్వాలు రైతును అనేక ఇబ్బందులకు గురిచేసి తూకం విషయం లో అధికంగా దోపిడీ చేసిన సంఘటనలు మనం చూసాం అలాంటివారు ఇవాళ సూక్తులు పలికే విధానం చూస్తూ ఉంటే దయ్యాలు వేదాలు పలికినట్టు ఉన్నది, కాబట్టి రైతులు అలాంటి వాళ్ల మాటలు విని మోసపోవద్దని ఈ సందర్భంగా అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క అంశాన్ని పరిశీలిస్తూ ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా చిక్కుముడి విప్పుతూ ఈ రాష్ట్ర ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు చేపడతా ఉందని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఐకెపి సెంటర్ సిసి వరలక్ష్మి ఏపిఎఫ్ సుదర్శన్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కొత్తపెల్లి బాల్ రెడ్డి కల్వకుంట్ల లక్ష్మణరావు అల్లే రాజాం ఎడబోయిన ప్రభాకర్ కోటలింగం భూక్య విటల్ జంగంపల్లి గంగరాజు గౌడ్ బోండ్ల సత్తయ్య గెరుగంటి రాజనర్సు, యండి అజాం, ఉప్పుల కృష్ణమూర్తి వంగ రాజారాం రెడ్డి, లు మరియు బీసీ సెల్ అధికార ప్రతినిధి పర్శహనుమాడ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,గంగి స్వామి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు కురెల్లి రామచంద్రారెడ్డి ఆల మల్లారెడ్డి భూమరాజు కిషన్ గౌడ్ సంతు వేణు పర్శరాములు,నర్మాల లచ్చయ్య జంగం రాజులు రాజ్వీర్ లక్కం నాంపల్లి కొక్కురాజం దిశెట్టి రాజశేఖర్ అక్క పెల్లి బాలయ్య అజ్మీరా భాస్కర్, మరియు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం



**–ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**–కొనరావుపేట మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ ఆకస్మిక తనిఖీ..**
**–మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం..**

**వేములవాడ, అక్టోబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ లను ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో,కాలేజీ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగ దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు.మోడల్ స్కూల్ కు బోర్ మోటార్,వంట గది షెడ్డు మంజూరు చేశారు..విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయానికి బస్సు లు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి,మోడల్ స్కూల్ పరిసరాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను,కట్టెలను తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఉత్తమ ఫలితాలు సాధించాలి,పాఠశాల కళాశాల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు..పదవ తరగతిలో 10/10 సాధించాలని తెలిపారు. 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్మానం చేపిస్తానని తెలిపారు.

# కల్వకుర్తి లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్



**అక్టోబర్ 18 మనవార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో పుట్టగొడుగుల అక్రమ వెంచర్లు పట్టించుకోని రాజకీయ పార్టీలు.కుర్మిద్ద రోడ్డు సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల సర్వేనెంబర్ 746 ఈ/1 సర్వే నెంబర్ అక్రమ వెంచర్ చేసిన బిఆర్ఎస్ నాయకుడు.అధికారం టిఆర్ఎస్ ఉంటే రాజకీయ నాయకుల సహాయ సహకారాల తో అప్పుడున్న అధికారులు భయపడి చర్యలుతీసుకోలేదు.ఏదో తుత్తు మంత్రంగా రాళ్లు మాత్రమే తీసివేశారు. ఇదంతా తెలిసిన ఇప్పుడు అధికార పార్టీ కూడా చర్యలుతీసుకోవడంలో విఫలమవుతుంది.ఏది ఏమైనా పార్టీలు మారుతున్నాయి కానీ తమ బతుకులు మారుతాయి అని నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే గెలిచిన నాయకుడు అక్రమ వెంచర్ల గురించి పట్టించుకోవడం లేదని. అక్రమ వెంచర్ల పై అధికార పార్టీ నాయకుల అండ దండలతో వారి కనుసైగల్లో మళ్ళీ యధాతధా అనే విధంగా అక్రమ వెంచర్ లో రాళ్లు పాతడం జరుగుతుంది.ఈరోజు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ కి ఈ విషయంపై మరదకు సైదులు యాదవ్. పరుశపాకుల శేఖర్. సుభాని. ఖాదర్. జగన్. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇలా అక్రమ వెంచర్ చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమం వెంచర్ లో రాళ్లను తొలగించాలని దీనికి పరోక్షంగా సహకరిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కమిషనర్ ని కోరడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ప్రధానం చేసిన అయిళ్ల మహేష్



**మంచిర్యాల్ అక్టోబర్ 18 ( మన వార్త ప్రతి నిధి)**
కన్నేపల్లి మండల్ జజ్జరవెల్లి గ్రామపంచాయితీ లో ఈరోజు టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆడడం జరిగింది. కన్నెపల్లి మొదటి బహుమనము శేఖర్ (కెప్టెన్)అందుకొవ్వడం జరిగింది, జజ్జరావెల్లి, రెండోవ బహువూనం అందుకోవడం జరిగింది.వడుగురి . శ్రీనివాస్(కెప్టెన్ )అందుకోవడం జరిగింది. టోర్నమెంట్ బహుమానాలు అందించిన యువనాయకూలు అయిల్ల మహేష్ అందించడం జరిగింది.. పాల్గొన్న కొట్రంగి రాజుపటెల్, లింగంపల్లి ముకేష్, లింగంపల్లి రాజు, ప్రశాంత్ సతీష్ విఘ్నేష్ శ్రావణ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్టి కార్పొరేషన్ నిధులు ఎక్కడ



**అక్టోబర్ 18 మన వార్తా ప్రతినిధి**
లంబాడి హక్కుల పోరాటాసమితి తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ ప్రధానకార్యదర్శి. నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్. అంజి నాయక్ డిమాండ్.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గత కాంగ్రెస్ కాలంలోనే పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ నిర్మించారు.ఏసీ ఎస్టీలకు ప్రత్యేక నిధులు ఎటుపాయే? మాడ లోన్ నిరుద్యోగులకు ఉపాధి కల్పన, మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులుఎక్కడికిమళ్ళించారు.స్థానిక ఎమ్మెల్యే కానీ మంత్రివర్యులు గాని సమాధానం ఇవ్వాలి. మరియు వార్షిక బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించారు అని గొప్పలు చెప్పుకోవడం.స్థానిక ఎమ్మెల్యే మరియు మండల డెవలప్మెంట్ అధికారులు స్పందించి గ్రామాలలో తండాలలో అర్హత కలిగిన యువకులకు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల నియోజకవర్గం నుండి గిరిజన జాతి,లంబాడి జాతి సోదరుల మరియు లంబాడి జాతి వివిధ సంఘాల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈసారి కూడా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ నిర్మించినట్టు ఇంకా ఏదైనా ఫ్లైఓవర్ నిర్మిస్తారా.జాతి ఉపయోగం కోసం కేటాయిస్తారా అని మాజీ సర్పంచ్.అంజి నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలనిఎంపీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 ( మనవార్త ప్రతినిధి)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యారుఎంపీ రవిచంద్ర ఢిల్లీలో శుక్రవారం ఉదయం ప్రధాన్ నివాసానికి వెళ్లి కొద్ది సేపు సమావేశమయ్యారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏర్పాటునకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరారు అదేవిధంగా జిల్లాకొక నవోదయ పాఠశాలను నెలకొల్పడంలో భాగంగా తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 23జిల్లాలలో స్కూల్స్ ప్రారంభించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేయగా, కేంద్ర మంత్రి ప్రధాన్ సానుకూలంగా స్పందించారు.

# ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**
**వేములవాడ, అక్టోబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా, వన్ పల్లి ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.వరి కొనుగోలు మరియు లోడింగ్ రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని, ఎప్పటికప్పుడు అలస్యం జరగకుండా ట్యాబ్ ఎంట్రీలు జరగాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సజావుగా కొనుగోలు ప్రకీయా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బందులు గురిచేసిన వారు చర్యలకు బాద్యులవుతారని హెచ్చరించారు. వాతావరణంలో మార్పులు అకాల వర్షాభావ పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోని, దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం కోసమే సెంటర్లను స్వయంగా తనిఖీ చేసి వెంటనే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతుల ద్వారా కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం నాణ్యత పరిమాణాలను, తేమశాతం పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారుల ధృవీకరించిన దాన్యాన్ని, టోకెన్ పద్ధతి ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్ర నిర్వహకులను, అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను ఏ విధంగా పాటిస్తూన్నారు, ఎంత విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలును వెంటనే తరలించాలని, తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, పిడి డిఆర్డిఎ శేషాద్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సెంటర్ నిర్వాహకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జై భవాని జువెలరీ షాప్ ని ప్రారంభించిన పావని జంగయ్య యాదవ్



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ భాస్కర్ చారి,అక్టోబర్18,(మనవార్త)**
ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్ సీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని జ్యూవెలార్ షాప్ ని ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మంచి నాణ్యత మైన బంగారు ఆభరణాలు అందించాలని కోరారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్ని బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బండారు ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ స్టీఫెన్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు షౌకత్, మాజీ వార్డ్ సభ్యులు బొక్క జంగా రెడ్డి,మీసాల సుధాకర్, రహీం,నాయకులు బొక్క విష్ణ వర్ధన్ రెడ్డి,మంకం రవి,బొక్క జైపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి,బొక్క కృష్ణ రెడ్డి,హరికిషన్ రెడ్డి,వేముల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**– అభినందించిన సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు..**
**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ భాస్కర్ చారి,అక్టోబర్18,(మనవార్త)**
అత్యంత వెనుకబడ్డ వడ్డెర కులానికి చెందిన విద్యార్థులు ఎంబీబీఎస్ సీటు సాధించారు.చిలుక నగర్ డివిజన్ కి చెందిన ఓర్సు నందిని కాప్రా డివిజన్ కి చెందిన కుంచం గీతకృష్ణ ఎంబీబీఎస్ సీటు పొందారు. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్,గంధం నాగేశ్వర్ రావు,వడ్డెర సంఘం నాయకులు బోదాసు లక్ష్మి నారాయణ, బోదాసు నరేష్,ఓర్సు పెండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కిట్స్ పంపిణీ చేసినా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం




కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్ ) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక కల్వకుర్తి సరస్వతి శిశుమందిర్ లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యి మాట్లాడారు ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలని ,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా కల్వకుర్తి పట్టణం స్వచ్ఛ్ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అని తెలిపారు. సేవ బృందం ఆధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలని కోరారు.అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డైరీ,టోపీలు,పెన్నుల) పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు ,పాఠశాల ప్రధానాచార్యులు రాజు , సేవా బృందం సభ్యులు హర్షిత్ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా



**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్18,(మనవార్త).**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉప్పల్ జిల్లా ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కార్తీక్ మాట్లాడుతూ రావుల రాజ్యం పోయి రెడ్డిల రాజ్యం వచ్చింది కానీ విద్యార్థుల భవిష్యత్తు మాత్రం ఎక్కడవేసిన గొంగడిలా అక్కడే పడిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావచ్చినా తెలంగాణలో 7500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా కేవలం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలన్న దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు ఎందుకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయలేదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు.గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతుంది ఇదే కనుక జరిగితే గత ప్రభుత్వాన్ని గద్దె దింపిన చరిత్ర ఏబీవీపీది ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని అని హెచ్చరించారు. లేనియెడల రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి బుద్ది చెబుతామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల సభకు హాజరు కావాలి



**–వనమా వెంకటేశ్వరరావు మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గం..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తేదీ 19/10/2024 శనివారం ఉదయం 10:00 గంటలకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ శ్రీ వద్ది రాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్సీ శ్రీ తాత మధు హాజరవుతున్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుచున్నాను.
వనమా వెంకటేశ్వరరావు మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గం

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫిసు సెంటర్ సీఎస్ఐ చర్చి నుంచి శేషగిరినగర్ వరకు ప్రధాన రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారుల ప్రయాణ కష్టాలు తీర్చేందుకు రూ.2 కోట్లతో నూతన రోడ్డు నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనలు పంపారు. అప్పటివరకు సమస్యను తీర్చేందుకు సాంబశివరావు గారు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి గుంతలు వున్న చోట రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలని కోరడంతో అట్టిపనులను ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతగా నిర్మాణాలు చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సింగరేణి అధికారులకు కోరడం జరిగింది.

## కానిస్టేబుల్ ధరణి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**హసన్ పర్తి అక్టోబర్ 18(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ జోరుక ధరణి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా శుక్రవారం వారి నివాసానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,వీసం సురేందర్ రెడ్డి,చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీఅంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి సిఐటియు జిల్లా అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపీఓ కి మినీ అంగన్వాడి సమస్యలను పరిష్కరించడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి జి పద్మ వీరన్న కమిటీ సభ్యులు కళావతి శైలజ సునీత నాగమణి శశికళ ధన రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు

## పత్తి నాన్యతను పరిశీలించిన సిసిఐ అధికారులు..



**జమ్మికుంట, అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి):**
వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట పరిధిలో గల మార్కెట్ యార్డ్, సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించన జిన్నింగ్ మిల్లులను వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎన్ దావే సందర్శించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో మార్కెట్లో పత్తి నాణ్యతను పరిశీలించిన సీసీఐ వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ అర్జున్ దావే, పత్తి మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు దోనకొండ మల్లారెడ్డి, రైతుల పత్తిని ఆరబెట్టి నాణ్యతతో విక్రయానికి తీసుకురావాలని, వరంగల్ సిసిఐ బ్రాంచ్ జీఎం, నాణ్యమైన పత్తిని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సీసీఐ నాణ్యమైనపత్తిని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం జిన్నింగ్ మిల్లుల యందు వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఈక్వప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మల్లేశం,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**వరంగల్ జిల్లా అక్టోబర్ 18(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** విద్యుదాఘాతం తో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కల్లెడ గ్రామానికి చెందిన రైతు బాల్య కోమారస్వామి సమీపంలోని తన పొలం లో పొలానికి నీరు పారించేందుకు వెల్లగా బోరు వద్ద వైరు ఊడిపడడం వల్ల విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు.

## వరంగల్ కిట్స్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం ప్రారంభోత్సవం




**హసన్ పర్తి అక్టోబర్ 18(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** వరంగల్ కిట్స్ లో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ యస్ టి ఈ) కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) తో పాటుగా 10 విభాగాలు సంయుక్తంగా జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం యొక్క "సమ్ శోధిని'24" అక్టోబర్ 18 నుండి 19, 2024 నిర్వహిస్తున్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్ లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జి ఇ ఎలక్ట్రికల్ ఆర్ అండ్ డి, సీనియర్ ప్రిన్సిపల్ ఎంటర్ప్రైజ్ ఆర్కిటెక్ట్ కుమార్ అవ్రా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు కోశాధికారి పి. నారాయణ రెడ్డిహుస్నాబాద్ నియోజక వర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి. సతీష్ కుమార్ కార్య నిర్వాహక సాక్ అధ్యాపక బృందంను, అధ్యాపక సమన్వయ కర్తలు మరియు విద్యార్థి సమన్వయ కర్తల బృందాన్ని ఇంజినీరింగ్ యం బి ఎ విద్యార్థి నీ విద్యార్థుల ప్రయోజనం కోసం విద్యార్థి సాంకేతిక సింపోజియం "సమశోధిని'24" నిర్వహించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఈ రకమైన సాంకేతిక సింపోజియం లు సృజనాత్మక ఆవిష్కరణలను అభివృద్ధి చేస్తాయి. సమ్ శోధిని'24" యొక్క థీమ్ "సరిహద్దులు దాటిన ఆవిష్కరణ" అని పేర్కొన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ఆవిష్కరణ కోసం సాంకేతిక పరిశోధన ద్వార అన్వేషణ అని సగర్వంగా తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తో కూడిన ఇంజనీరింగ్ విభాగాలు మరియు యం బి ఎ వివిధ సాంకేతక పరమైన వర్క్‌షాప్ లు నిర్వహిస్తారు. సుంశోధిని ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్ని శాఖలకు సాధారణ కార్యకలాపం గా గోచరిస్తుంది. అంతే కాకుండా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఇన్నోవిజన్, ట్రెజర్ హంట్, 70 పై చిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## అతిపెద్ద సభ్యత్వ నమోదు చేసిన రాజకీయ పార్టీ బిజెపి పార్టీ..




**-గంగాడి కృష్ణారెడ్డి.**
**జమ్మికుంట, అక్టోబర్ 18( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం లోని నాగం పేట గ్రామంలో బిజెపి సభ్యత్వ సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మరియు జమ్మికుంట మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వ నమోదు చేసిన రాజకీయ పార్టీ కేవలంబిజెపి పార్టీ అనివారు కొనియాడారు. 2024 సంవత్సరం సభ్యత్వానికి సంబంధించిన కరీంనగర్ జిల్లా ముందు స్థానంలో ఉందని చెప్పారు. అందులో భాగంగా జమ్మికుంట మండలం కూడా ముందువరుసలో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. జమ్మికుంట మండలంలోని 20 గ్రామపంచాయతీలో 38 బూతుల గాను ప్రతి బూతుకు 200 చొప్పున సభ్యత్వాలు నమోదు చేయలని తెలిపారు. ఈనెల 24 వరకు అనుకున్న సభ్యత్వం చేరువ కావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో సభ్యత మంట ఇన్చార్జి ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, మండల కన్వీనర్ పుల్లూరు ఈశ్వర్, యంగల లింగమూర్తి, రావుల సంపత్, కట్కూరి నరసింహారెడ్డి, నాగపురి విక్రమ్, నిమ్మల శంకర్, గాజుల తిరుపతి, కనబోయిన సమ్మయ్య, తోడి గణేష్, పుట్టాల మల్లేష్, గోవింద కొమురయ్య, మేడిపల్లి సమ్మయ్య, గుడ్ల రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాత్రూమ్ లో నవజాత శిశువు లభ్యంపై అధికారుల విచారణ..



**హుజురాబాద్, అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మరుగు దొడ్డి లో నవజాత శిశువు మృతదేహం గురువారం రాత్రి లభ్యమైన సంఘటనపై శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అధికారులు విచారణ జరిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యమయింది. మృతదేహం ఉన్న విషయాన్ని బాత్రూం వెళ్లిన మహిళలు చూసి డ్యూటీ డాక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డికి, ఆర్ఎంఓ సుధాకర్ రావు లతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గురువారం రాత్రి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వాష్ రూమ్ లో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై శుక్రవారం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్ సర్వీసెస్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆసుపత్రిలోని వైద్యులను, సిబ్బందిని, అధికారులను విచారణ జరిపారు. వారి విచారణలో స్పష్టమైన విషయం బయటపడకపోవడంతో పోలీసులకు సిసి ఫుటేజ్ తో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో నిజానిజాలు తెలియాల్సి ఉంది.